
కథ

# అతని చూపు ఆమెవైపు

భమిడి వెంకటేశ్వర్లు



**గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో కాకినాడ బయలుదేరాడు అప్పారావు. అతనిప్పుడు వెళ్ళేది పెళ్లి చూపులకు. అతని స్కోరు బోర్డులో యిది పదహారోది. ''ఇకపైన ఎవరినీ చూడకూడదు. స్కోరు పెంచదలచుకో లేదు. ఈ అమ్మాయిని ఓ.కే. చేసేస్తాను'' అని ఎనిమిదో చూపుల నాడు నిర్ణయించుకున్నాడు అప్పారావు.**

బోగీలో సీట్లు నిండుతున్నాయి క్రమంగా. తను చూడబోయే అమ్మాయి ఫొటో ఒకసారి పర్సులో నుంచి తీసి గర్వంగా ఫీలయ్యేడు. ''ఇంకెవరినీ చూడను'' అనుకున్నాడు మనసులోనే. చటుక్కున అతని ఆలోచనలు ఆగిపోయాయి. కారణం – ఎదురుసీట్లోకి ఓ అందమైన అమ్మాయి ఎయిర్ బ్యాగుతో వచ్చి కూర్చుంది. ఆమె రాక తనకు తెలియలేదు. ఆమెనే చూస్తుండిపోయాడు అప్పారావు. ఆమెలో పూర్తి విదేశీ నాగరికత టాప్ టు బాటమ్‌లో కనిపించలేదు. సంసార పక్షానికి కొంచెం అటుయిటుగా వుండి చూపు మరల్చని వాతావరణం కలిగిస్తోంది. అంతలో ఓ యువకుడు ఆమె పక్కగా వచ్చి కూర్చున్నాడు. అప్పారావు ఖంగుతిన్నాడు. మధ్యలో వీడెవడు అనుకున్నాడు కసిగా. వాళ్ళిద్దరి దగ్గర సెల్‌ఫోన్లున్నాయి. ఎవరికి వారు ఫోనులో మాట్లాడుకుంటున్నారు. పావు గంట గడిచింది.

అప్పారావు అతన్ని గమనిస్తున్నాడు. మంచి పర్సనాలిటీ... రంగు... చక్కని పలు వరుస... ఇంచక్కని మీసం... అందంగా మోడ్రన్ డ్రెస్సింగు... ముఖంపైన చెరగని నవ్వు.

ఇక ఆమె! అందంతో పోటీపడుతున్న సొగసులు, కొలతలు... పూత రేకులో... పాల కోవాలో... పెరుగు తోటకూరలా ఏపుగా, నాజూగ్గా... గుండెలను లయబద్ధంగా కదిలించే తీరు కళ్ళను కట్టి పడేస్తున్నాయి. అప్పారావు కూర్చోలేక అవస్థ పడుతున్నాడు.

అప్పారావు ఆమెను చూడకుండా ఉండలేకపోతున్నాడు. పక్కనున్నది ఎవరో! మొగుడా! ఏమో! ఆమె మెడలో సింపుల్‌గా చైనుమాత్రమే ఉంది. రైళ్ళలో దొంగతనాలు జరుగుతున్నాయనే భయంతో మంగళసూత్రాలు బ్యాగులో పెట్టుకుందేమో! లేక ప్రేమికులా! ఏదైతేనేం!

అప్పారావు ఆమె ''పక్కనున్న వానిని'' లేనట్టుగానే వూహించ సాగాడు. తనకు మతి గతి తప్పుతుందేమోననిపిస్తోంది. నిలువెత్తు సౌందర్యం ఆమె ధరించిన చుడీదారుతో పోటీ పడుతోంది. కొంత అలజడిని, మరి కొంత హాయిని కూడా కలిగిస్తోంది.


వారిద్దరూ సెల్‌ఫోనులు ఆఫ్ చేసేసారు. అంతలో కాఫీ వచ్చింది. ఒక టి తీసుకున్నారు. ఇద్దరూ ఎంగిలిపడుతూ తాగసాగారు. ఇద్దరూ మరికొంచెం వేగాన్ని ఆహ్వానించారు. ఆమె చున్నీని సరిగా సవరించాడు. అలాగే ఆమె కూడా ''గెడ్డాన్ని'' చిటికేసినట్లుగా చేసింది. ''ఒకే ఒక'' చిప్స్ ప్యాకెట్టు కొన్నాడతను. కట్ చేయమని ఆమెకిస్తే

– ముని పంటితో ప్రయత్నించి అతనికిచ్చేసేంది "నువ్వే ఓపెన్ చేయ్" అన్నట్టుగా.

చిప్సుపీసులు తీసి ఆమె నోటి కందించసాగాడు. అలాగే ఆమె కూడా ..."గొలుసు మార్చేవా" అడిగాడు అతను. "లేదు అదే" అందామె.

అతనికి ఆమెపై మరింత మోహం, మోజు పెరిగింది కాబోలు గొలుసుని తాకి చూసాడు. కొన్నిసెకన్లే అయినా క్షణాల అనుభూతిని కలిగించసాగింది. చటుక్కున తొడపాశం పెట్టిందామె. "యు. నాటీ.." అని తను కూడా బదులు తీర్చుకున్నాడు.

అప్పారావుకిదంతా వినోదంగా వున్నా – భరించలేకపోతున్నాడు. వారి ప్రవర్తన నేటి సినిమాలను మరిపిస్తోంది. బహుశా బాగా సినిమాలను చూసే జంటగా భావించాడు అప్పారావు. తను కూర్చోలేక పోతున్నాడు. తన మీద తనకే కోపం, అసహ్యం కలిగింది. ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలంటారు యిందుకేనేమో! తల్లిదండ్రులు పిల్లలకు పెళ్లీడు రాగానే సంబంధాలు చూసే సంప్రదాయం, ఆచారం క్రమంగా తగ్గిపోతోంది. వచ్చిన సంబంధాన్ని "నో" అనడం ఎప్పుడూ ఆనవాయితీగా వస్తున్నదే! రాబోయే సంబంధం బాగా "కిట్టుబాటు"గా వుంటుందనే ఆశ ఆలోచనతోనే వదులుకోడం కూడా అనుభవమే! అప్పారావుకి ఆరేడు సంబంధాలు స్పీడుగా వచ్చినా తరువాత స్పీడు తగ్గింది. అతనిలో ఆందోళన పెరగసాగింది. వయసు ఆగదు కదా! ముప్పయ్ దాటేసింది. ముదురు వయసు వారిని ఎవరిష్టపడతారు! తల్లిదండ్రుల మీద మండి పడ్డాడు. వారి కోరికలకు అడ్డు లేదు. ఏవేవో యివ్వాలని... ఇంతివ్వాలని... ఇలా



చేయాలని అడిగేసరికి ఆడపెళ్ళి వారు జారుకున్నారు. వెనుకటిరోజుల్లో అయితే "ఏడుస్తున్నారుగా పడేద్దాం" అనుకుని బాధ్యతను వదుల్చుకునే వారు. ఇప్పుడా పరిస్థితి కొత్తదారుల్లో నడుస్తోంది.

అప్పారావుకి పెళ్ళి చూపుల్లో ఏడేళ్ళ అనుభవం వుంది. తను నిరాకరించిన అమ్మాయిలు – అమ్మలు కూడా అయిపోయారు.

రైలు ఎప్పుడు కదిలిందో అతనికి తెలియదు. వారిద్దరూ మోకాళ్ళమీద చేతులేసుకుని విలాసంగా కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆమె పెట్టుకొన్న కళ్ళజోడు మరో హైలైటుగా చెప్పాలి. అందాన్ని మరింతగా చూపెడుతోంది సదరు కళ్ళజోడు. అంతలో అతను కళ్ళజోడు తీసి చున్నీతో రెండు నిముషాలు శుభ్రం చేసి కళ్ళకు అలంకరించి బుగ్గ మీద గిల్లినట్టుగా మెలిపెట్టాడు.

అప్పారావులో ఈర్ష్య బయలు దేరింది.

బోగీలో మిగిలిన వారు వారిని అంతగా గమనించటం లేదు. "ఈ రోజు హైస్కూలు చదువుల నుంచి సాగుతున్నదే" అనుకున్నారేమో!

నిజమే! బస్టాండ్‌లు, పార్కులు, గుళ్ళు... హోటల్సు వారికి ఆతిథ్య మిచ్చే ప్రదేశాలుగా . వార్తలు.. సంఘటనలు కోకొల్లలు.

ఇప్పుడు అప్పారావు ఆలోచించేది "వీరు ఏ టైపువారు" అని. టెంపరరీ లైసెన్స్ హోల్డర్లా... పర్మనెంటా... ఆదీ యిదీ కాకుండా "జస్ట్ లైక్ దట్" గానా! అతనిలో ఆసక్తిని రేపుతోంది.

ఆమె లేచింది. "ఎక్కడికి" అని అడిగాడు అతను "బాత్‌రూంకి" అన్నట్టుగా సిగ్గు పడింది తను.

"పద నేనూ వస్తాను" అని లేచాడ తను.

"గుమ్మం దాకానే" అందామె నువ్వుతూ.

సిగ్గుపడీ ఆమె కళ్ళు ఛాతీమీదే ఆగిపోయాయి.

'బహుశా వారిద్దరూ లవర్సు అయి వుంటారు... త్వరలో పెళ్ళికి రెడీ అవుతున్నారేమో" అనిపించింది.

రాత్రి పది గంటలు.

కంపార్ట్‌మెంటులో అందరూ నిద్రలోకి జారుకున్నారు – అప్పారావుకు కునికిపాటు కూడా రావటం లేదు! వారిద్దరికీ రెండు బర్తులున్నాయి. కాని ఒకే దానిమీద సర్దుకుని కబుర్లు చెప్పుకుంటున్నారు. అతను చటుక్కున వాలిపోయి ఆమె తొడ మీద తలపెట్టి, ఆమె గెడ్డాన్ని నిమురుతున్నాడు విలాసంగా! అప్పారావుని గుర్తించటం లేదు సరి కదా "లేనట్లుగా" ప్రవర్తిస్తున్నారు.

"శృంగారాన్ని యింత పబ్లిగ్గా, చూసేవాళ్ళు ఏమనుకుంటారో అని కూడా లేకుండానే" అనిపించింది అప్పారావుకి.

తాను చూడబోయే అమ్మాయిలో యింతటి చురుకుతనం, చలాకీతనం, చిలిపితనం, ఒయ్యా




## కాలేజి కూత

నూనూగు మీసాలు
దిష్టిపెట్టినట్టు మొటిమల మచ్చ
నడవరాని నడకకి
మెదడు ఒంటెద్దు పోకడ

ఇరువై సార్లు దువ్విన తల
ఫేర్ అండ్ లవ్‌లీ వాసన
బజాజ్ బైకు, హాయ్‌బాయ్‌లు

ఉగ్రరూతల ఉడుకు రక్తం
ర్యాగింగ్‌ల పోటీలు
టీనేజ్ ట్రిక్స్, ఫారెన్ ఫ్యాషన్స్

ఊహా ప్రపంచం, ప్రేమ కవితలు
సెల్లు ఫోనులో గంటలు పొంటెలు
మెస్సేజ్‌ల్లో ముసిముసి నవ్వులు

కార్పోరేట్ కాలేజీలు
కరిగిపోయె గాంధీనోట్లు
కేకులు, పబ్బులు
కొనుక్కునే కొత్త రోగాలు

హైమాక్సు ఆటలు
ఆటవిక వేషాలు
ఆవేశాలు
నిద్రలేని రాత్రులు
నిరాశా నిస్పృహలు

టీనేజ్ తిక్క
అనుభవాల పుట్ట
తెలియక చేసిన పాపం
శాపమై శపిస్తుంటే
గడిచిన కాలాన్ని
కసిదీరా పొడవాలనిపించినా

కళ్లు తెరిచే లోపే
వడ్డీలా పెరిగిన వయస్సు
వెక్కిరిస్తూంది
ఎంత బాధ?
మాస్టారి మీద వేసిన
జోకులు శాపాలై
శపిస్తుంటే
ఎంత శోకం?

– గుర్రం విజయమహేశ్వర్ రెడ్డి

రాలు గ్లామరు వుంటుందని! 'టోటల్‌గా యీామెలా వుంటుందా'' అనిపించింది అప్పారావుకి.

తనకు తెలియకుండానే నిద్ర పట్టేసింది. రాత్రంతా ఆ యిద్దరూ కబుర్లతో మూగగా, గోముగా, ముద్దుగా, చిలిపిగా గడపడం అప్పారావుకి తెలుస్తోంది. నిద్ర పట్టీపట్టని రాత్రిగా గడిచిపోయింది.

తెల్లారింది. గౌతమీ ఎక్స్‌ప్రెస్ కాకినాడలో ఆగింది. ఆ యిద్దరూ ఎప్పుడో దిగిపోయారు.

''కాకినాడ వచ్చేసింది'' అంటూ ఎవరో అప్పారావుని తట్టిలేపారు. చటుక్కున లేచేసరికి ఆ జంట కనపడక పోయే సరికి నీరు కారిపోయాడు అతను.

మధ్యాహ్నం మూడు గంటలకు పెళ్ళిచూపులకు అప్పాయింటుమెంటు. అంతవరకు ఏం చేయాలి! టైము బద్ధకంగా కదుల్తోంది. అఫ్‌కోర్సు... ఫ్రెండ్సు... చుట్టాలు చాలామంది ఉన్నారు. వాళ్ళిళ్లకు వెళ్ళచ్చు. కాని వారి ప్రశ్నలకు జవాబు చెప్పడం కష్టం.

''ఏరా ఎప్పుడు పెళ్ళి''.

''మాకు పెళ్ళి భోజనం త్వరలో ఉందా''.

''ఇంకా ఆలస్యం దేనికి. ఎక్కడైనా లాగిస్తున్నావా''.

''ప్రైవేటు ప్రాక్టీసుందని సరిపెట్టుకుంటున్నావా''.

''అయిన ప్రాక్టీసుచాలు. ఇక పెళ్ళిచేసుకుంటే సొంతంగా పెళ్ళాంతోనే ప్రాక్టీసు చేసుకోవచ్చు...''.

ఇవన్నీ చుట్టాలు... స్నేహితులు రొటీనుగా సెలవిచ్చే చురకలు... అంతకుమించి హెచ్చరికలు వేళాకోళాలు.

అయినా యీ రోజుల్లో ఎవరూ ఎవరినీ లెక్కచేయడం లేదు. అందుకు కారణం ఒకటే కనిపిస్తోంది – గ్లోబలైజేషను. జీవితంలో వేగం... మనుషుల్లో అభిరుచులు, ఆలోచనల్లో మార్పు. టీవీ సీరియల్స్, తెలుగులో పొట్టిసినిమాలు, సెల్‌ఫోన్లు, ఇంటర్‌నెట్... క్లబ్బులు... పబ్బులు... అన్నింటికి మించి పుష్కలంగా డబ్బు... అందుబాటులో అన్నీ లభ్యమవుతున్న వాతావరణం. ఈ టైపులో కూడా ఎవరో అప్పారావుని సలహాను మందలింపుగా అన్నాడు.

పట్టించుకునే వాడికి ''నొప్పి, బాధ'' తెలుస్తుంది.

తెలిసిన వారింటికెళ్ళాడు అప్పారావు. ఉదయం కార్యక్రమాలు, అలవాట్లు పూర్తయ్యాయి. భోజనం కూడా లాగించాడు తను పదే పదే టైము చూస్తుంటే ఆ యిల్లాలు అంది ''ఈ అమ్మాయికి గ్రీన్‌సిగ్నలు యిచ్చేయ్. ముఖంలో మార్పుకన్పిస్తోంది. ఇతరులకు తెలియకుండా యిక పెళ్ళి చేసేసుకో. ఎంతమేకప్పు, అలంకరణ చేసినా వున్నది కనిపిస్తూనే వుంటుంది. ఇలా అన్నానని అనుకోకు. త్వరలోనే శుభలేఖ అందివ్వాలి'' అని.

రెండు గంటలకు బయలుదేరాడు అప్పారావు. అతని ప్రమేయం లేకనే రైల్లో 'ఆమె' కవ్విస్తూనే వుంది. ఆమె చేష్టలు గుర్తుకొస్తున్నాయి. ఇప్పుడు తనకు ''ఆమె'' లేని ఒంటరితనం చికాకుని కలిగిస్తోంది.

మూడు గంటల సమయం. పెళ్ళి చూపుల పర్వం ఆరంభమైంది. అప్పారావు షూటింగ్‌కు రెడీ అయిన హీరోలా తయారయ్యాడు. చూపులో ఆలోచనల్లో... ''ఆమె'' కదుల్తూనే వుంది.

అమ్మాయి తల్లితండ్రి కుశల ప్రశ్నల నుంచి ఫ్లాష్ బ్యాక్ వివరాలు దాకా గంట సేపు హోరెత్తించారు. అంతకు మూడు నెలల క్రితమే అప్పారావు తల్లితండ్రి వచ్చి అమ్మాయిని చూసారు. ఓకే అనుకున్నారు ''మా వాడిని పంపిస్తాము సెలవు దొరకగానే'' అన్నారు.

''నా పేరు జయంతి. కంప్యూటర్ సైన్సు లెక్చరరు'' అంటూ కూర్చుంది. ఓసారి ఆశ్చర్యం రెండోసారి షాక్ అయ్యాడు. అప్పారావు – ఇంత ఫాస్టుగా వుంటుందాని!

అప్పారావు జస్ట్‌లైక్ దట్ అన్నట్టుగా చిరునవ్వుతో సమాధానం చెప్పాడు.

''గదిలో మాట్లాడుకుందాం రండి'' జయంతి కుర్చీలో నుంచి లేస్తూ అంది. ఆమెను చూస్తుంటే ఎలాగో అనిపించింది. ఆడపిల్లకు వయసుతోపాటు వచ్చే అందాలు సొగసులు మరింతశోభను – కాంతినిస్తాయి కాబోలుగా తోచింది తనకు. జయంతిలో కవ్వించే చూపు, పెదవులపై విందారగింపు, అరవిరిసినఅందాల భరిణలు, అను భూతులకు స్వాగతమిస్తున్నట్లుగా తోచింది.

అప్పారావులో ఆలోచనలు ''ఆమె''తో బేరీజు పడ్తున్నాయి. ఒకరికొకరు నచ్చినట్లుగా వాతావరణం కనిపిస్తోంది. అయితే తొందర పడిపోతే ఎలా! అనుకున్నాడు అప్పారావు.

''రాత్రి రైల్లో నిద్రలేదేమో'' అందామె. చటుక్కున అతని గొంతులో తడారిపోయింది.

''ఎలా వుంటుంది. ప్రయాణంలో అసలు నిద్ర పట్టదు. దానికితోడు మంచి కంపెనీ యిచ్చే వ్యక్తులు కనిపిస్తే ఏముంది, వారం దాకా నిద్ర పట్టదు'' మరో బాంబు పేల్చింది జయంతి.

అప్పారావుకి అయోమయంగా వుంది.

ఎటువంటి బాంబులు చెవుల్లో పేల్తాయో అని.

''ఎన్నిచూపులు అయ్యాయి. ఎందుకు కాదంటున్నారు! ఎన్నాళ్ళనుంచి ఉద్యోగం చేస్తున్నారు. బాంకు బాలెన్సు ఎంతుంది. ఫ్రెండ్సు సర్కిల్లో లేడీస్ ఉన్నారా! స్నేహానికి – ప్రేమకు తేడా ఏమిటి!'' వంటి ప్రశ్నలు పదిహేను దాకా సంధించింది జయంతి. అప్పారావు పూర్తిగా డీలా పడిపోయాడు. కాని ముఖంలో కనిపించే విధానాన్ని దాచుకుంటున్నాడు.

అంతలో ''ఆమె'' వచ్చింది.

జయంతి చటుక్కున ''గాయత్రి... రావే'' అంటూ ఆహ్వానించింది. గాయత్రిని చూడగానే అప్పారావు నిజంగానే అవాక్కయి పోయాడు. అతనికి పరిచయం చేస్తూ చెప్పింది జయంతి, ''టైముకు వచ్చావు. ఇప్పుడు వచ్చావా... పొద్దున్న పదినిముషాలు కూర్చుండి వెళ్ళిపోయావు.. అంత వరకు ఆగలేక పోయావా... మరో రౌండు సిట్టింగు అయిందా...'' నవ్వేసింది.

''మిమ్మల్ని ఎక్కడైనా ఎప్పుడైనా చూసానా'' అని ప్రశ్నించింది గాయత్రి అప్పారావుని పరీక్షగా చూస్తూ.

ఏం చెప్పాలో అర్థం కాక "నేను హైదరాబాదులో వుంటున్నాను. ఉదయం గౌతమిలో దిగాను. ఈ ప్రోగ్రాం గురించి'' అని మాత్రం అన్నాడు. నిజం చెప్పక తప్పలేదు మరి.

"ఎస్సెస్..." అంటూ నవ్వేసింది.

గాయత్రి కొంచెం నాటకీయంగా మాట్లాడుతోంది.

"నా ఫ్రెండు ఎక్కడికో వెళ్లాడు. మేమిద్దరం మాదాపూరులో ఉంటున్నాం... కాల్ సెంటర్లో ఉద్యోగం... మా పరిచయం, స్నేహం, వగైరా వగైరా మూడు సంవత్సరాల నుంచి. ఇంకా పెళ్ళి చేసుకోలేదు... ఇంకా అప్రెంటిస్సులమే... ట్రైనింగులోనే వున్నాం... అయినా పర్సనల్ లైఫ్ చెప్పి బోర్ కొడుతున్నాను'' అంటూ నవ్వేసింది గాయత్రి జయంతి వైపు చూస్తూ.

"వేరే చోటా పని చేసారా మీరు'' అని మాత్రం అడిగాడు.

"చెన్నైలో ఆరు నెలలున్నాం. ఆ సిటీనే మమ్మల్ని కలిపింది. హైదరాబాదు మరింత దగ్గర చేర్చింది'' మరోసారి నవ్విందామె.

గాయత్రి మాటల్లోని అర్థం ఏమిటోగా తోస్తోంది.

"మీరు సాఫ్ట్‌వేర్ కదా... మీ సర్కిలు గురించి...'' అంటూ ఆగిపోయింది జయంతి వైపు చూస్తూ గాయత్రి.

వేడి నేళ్ళ మీద కూర్చున్నట్టుగా వుందతనికి.

"రాత్రి మీకు నిద్రలేనట్లుగా మీ కళ్ళు చెబుతున్నాయ్... సిటీలైఫ్ సరిగా వంట బట్ట లేదేమో'' అంది గాయత్రి నవ్వుతూ.

జయంతిని పక్కకు పిలిచి చెప్పింది గాయత్రి "తప్పకుండా రావాలి'' అంటూ "భలే దానివే... చూస్తూ వుండు.. తీసుకొస్తాగా'' అంది జయంతి నవ్వేస్తూ.

అప్పారావుకి సీను అర్థం కాలేదు.

"పది రోజుల్లో హైదరాబాద్ వస్తాను. తిరిగి వచ్చేప్పుడు మీరు నాతో వస్తున్నారు. కాకినాడ నుంచి అమలాపురం వెడదాం. మిమ్మల్ని తిరిగి రాజమండ్రిలో గౌతమి ఎక్కిస్తాను'' అంది జయంతి చటుక్కున.

అప్పారావుకి తన ధోరణి అర్థం కాలేదు. సరి కదా ఎస్.నో... కూడా చెప్పలేని స్థితి! పెళ్లి చూపుల నిర్ణయం కూడా తెలియలేదు. ఇప్పుడు యీ కొత్త సీను ఏమిటో!

"మీ కింకా రైల్లో దృశ్యమే కదులుతోందని నాకు తెలుసు'' అంది జయంతి మరోసారి నవ్వుతూ.

అప్పారావు వెళ్ళిపోయాడు మరో అయిదు నిముషాల తరువాత. ఆలోచనలు తనని కొత్తదారిలో పడేసాయి.

మర్నాటినుంచి జయంతి అతనితో టచ్‌లో వుంది ఫోనులో... రోజుకు రెండు సార్లయినా.

"గౌతమి ఎక్స్‌ప్రెస్ సికిందరాబాదులో ఆగి వుంది''. జయంతి అప్పారావులు తమ సీట్లలో కూర్చున్నారు. పైగా ఎదురెదురు సీట్లు, పక్కనున్న వ్యక్తిని రిక్వెస్టు చేసింది ఆమె - ఎదురుగా మారతారా అంటూ. అప్పారావుకి ఆశ్చర్యంగా వుంది.

అంతలో కాఫీవస్తే ఒకటే తీసుకుంది ఆమె. ఇద్దరూ షేర్ చేసుకున్నారు - ఒకరి ఎంగిలిని మరొకరు! అలాగే చిప్స ప్యాకెట్టుని పంటితో తెరిచి పంచుకున్నారు. జయంతి అతని తొడమీద "పాశం'' రుచి చూపించింది - వయ్యారాలు ఒలికిస్తూ.

అప్పారావు చుట్టూ దొంగచూపులు చూస్తున్నాడు. కొందరైతే వారిని చూసీచూడనట్టుగా చూస్తున్నారు. వారి శృంగార చేష్టలు విపక్ష మార్గంలో వున్నాయి. రైలు ఎప్పుడు కదిలిందో... టికెట్ కలెక్టరు ఎప్పుడొచ్చాడో గుర్తించలేని స్థితి!

అప్పారావు టిటిఇతో ఏదో మాట్లాడేడు. అతను సరేఅన్నాడు. అంతే జయంతిని తీసుకుని ఏసి కోచ్‌లోకి వెళ్ళిపోయాడు. తను గట్టిగా నిట్టూరుస్తూ.

ఎసి కోచ్‌లో "పరదాల'' మాటున వారిద్దరికీ స్వేచ్ఛ లభించింది. తను చూసిన గాయత్రి చేష్టలు - ఇప్పుడు జయంతితో పంచుకోవడం యితరులు చూడడం యిష్టం లేకనే యీ ఏర్పాటు చేసాడు అప్పారావు.

గాయత్రి పెళ్ళి నాటికి - అప్పారావు జయంతిల పెళ్ళికాలేదు. అయినా వారిద్దరు పెళ్లికెళ్ళారు మరి!

*

చిరునామా:
భమిడి వెంకటేశ్వర్లు
12-2-828/ఎ/17, అంబా గార్డెన్స్,
మెహదీపట్నం, హైదరాబాద్ - 500 028.

